# నేరం ఎవరిది?

★



* రచన: శ్రీ చందా రవీందర్ *

రైల్వే స్టేషన్‌లో జనం గుంపులుగుంపులుగా ఉన్నారు. చాలారోజుల తర్వాత ఇంటికి వెళుతున్న నాకు రైలుకోరకు వేచిచూడడం కష్టమే అవుతుంది. ఏమీ తోచక అలా క్యాంటీన్ వైపు వెళ్ళి ఓ టీ తాగి, అక్కడ ఉన్న ఓ బుక్‌స్టాల్‌లో వీక్లీ తీసుకుని సిమెంటు బెంచి వైపు నడిచాను. కాసేపటికి రైలు పెద్దధ్వని చేసుకుంటు వచ్చి నా పత్రికాపఠనానికి అంతరాయం కల్గించింది. రైల్లో ప్రయాణికులు కిక్కిరిసిగా ఉన్నారు. నేను ఓ పెట్టెలో ఎక్కి బ్యాగ్ పైనపెట్టి నిలబడ్డాను...

♦ ♦ ♦

ఏరా? పరీక్షలు బాగా వ్రాశావా? అప్పుడే గడపదాటుతున్న నన్ను నాన్నగారు ప్రశ్నించారు. బాగానే వ్రాశా నాన్నా! క్లాసు రావలనే ఆశ, నమ్మకం ఉన్నాయంటూ లోపలికి నడిచాను. అమ్మ నేను చిక్కిపోయానంటూ వాలిపోయింది. భోజనాలు అయ్యాక అలా ఊర్లోకి వెళ్ళాను. అందరూ పరీక్షలు బాగా వ్రాశావా? రిజల్టువచ్చాక ఏంచేద్దావనుకుంటున్నావ్ అని అడగసాగారు. అందరికీ ఇంకా ఏదీ నిర్ణయించుకోలేదని చెప్పాను. వారితో అప్పుడే చెప్పడం ఇష్టంలేక,

మూడు రోజులతరువాత ఓరోజు భోజనాలయ్యాక నాన్నగారు రిజల్టువచ్చాక ఏంచేద్దామనుకుంటున్నావ్ అని అడిగారు. క్లాసువస్తే సి.ఎ. చేయాలనివుంది నాన్నా. సి.ఎ. చేయడానికి ఓ ఎ.సి. దగ్గర నాల్గు సంవత్సరాలు శిక్షణపొందాలి. పట్నంలో నాకు తెలిసిన తను ఒకరున్నారు. ఆయనవద్ద నన్ను ఉండనివ్వడానికి ఒప్పుకున్నారు అన్నాను. ఏమిటో నీవంటున్నది? ఇంత చదువు చదివి ఒకడివగ్గర గుమాస్తాగా ఉంటావా? కాస్త గట్టిగానే అన్నారు నాన్న. సి.ఎ. చేస్తే మంచి భవిష్యత్తు ఉంది నాన్న, పై చదువులు చదవడం కన్నా, ఉద్యోగంకోసం అన్వేషించడంకన్నా ఇది చేయడం మంచిది నాన్నా అంటు ఒప్పించడానికి ప్రయత్నించాను. "అసలు ఏమాత్రము అభిమానమున్న వారు, సిస్థితిలో ఉన్నవారు ఇలాంటి పనులు చేయడానికి నిశ్చయించుకోరు. నేను అభిమానములేక ఒకడిదగ్గర పని చేయడానికి నీవు ఉంటున్నాననుకున్నా, "నా కొడుకు ఒకరివగ్గర గుమాస్తాగా ఉన్నాడని చెప్పటానికి, నాకు, మన కుటుంబానికీ అగౌరవమురా! చదివిన చదువు చాలుకాని బుద్ధిగా ఇంటివద్దవుండి వ్యవసాయం చూచుకో" అని అన్నారు.

నాన్నా ఈ ఆస్తిపాస్తులు, వ్యవసాయం, చూచుకోవడానికి మీరు, తమ్ముడు ఉన్నారు. అవకాశము, అభిలాష ఉన్న నాకు మీరు తగిన ప్రోత్సాహము ఇవ్వాలేకాని ఇలా మా ఆశయాలను అణగత్రొక్కడం భావ్యంకాదు. ఇన్ని రోజులు నీవు వ్యవసాయంచేసి సాధించిందేమిటి నాన్నా? పూర్వీకులు సంపాదించిన భూముల్ని కాపాడారు. ఈ భూములపైనే అందరం ఆధారపడి ఉండాలంటే కష్టం నాన్నా అంటూ నా హృదయంలో చెలరేగుతున్న బాధాపరంపరల్ని చెప్పాను.

నీవు ఎన్నయినా చెప్పు ఒకడివెంట ఫైళ్ళుమోస్తూ

ఉండే గుమాస్తాగా నీవు ఉండడము నాకు ఇష్టంలేదు అంటూ తన నిర్ణయానికి తిరుగులేదన్నట్లుగా ఖచ్చితంగా చెప్పారు.

ఎలాగైనా నచ్చచెప్పాలనే ఉద్దేశంతో, నాన్నా నేటి యువకులు ఎదుర్కొంటున్న ఎన్నో కష్టాలను చూచి, బాగా ఆలోచించి, నాకున్న అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాను. నా ఆశయాలను బలిచేసిన మీరు నా భవిష్యత్తునుకూడా బలిచేసినవారవుతారు. అన్యాయంగా అనవసరంగా నా భావిజీవితాన్ని నాశనము చేయకండి. బాగా ఆలోచించి నిర్ణయం చెప్పండి అని అన్నాను.

అనుభవము, అభిమానమున్న మాకు ఏది చేయవల్సిన పనో, ఏది చేయకూడని పనో బాగా తెల్సు. బాగా ఆలోచించే చెప్పాను. నా నిర్ణయానికి తిరుగులేదంటూ బయటికి నడిచారు నాన్న.

◆ ◆ ◆

కాలచక్రంక్రింద రెండు నెలలు నలిగిపోయింది. హైదరాబాదునుండి రైల్లోవస్తున్న నామనసులో రైలు వేగంకంటె ఎక్కువవేగంగా ఆలోచనలు సాగుతున్నాయి. నాన్నగారు సి.ఏ. చేయడానికి ఒప్పుకోకపోయినా కనీసము మా స్నేహితుడు పెట్టే ఆల్యూమియం ఇండస్ట్రీలో వాటా ఉంచడానికైనా ఒప్పుకుంటారని ఆశించాను. ఇండస్ట్రీలో భాగానికి ఉండినైనా జీవితాన్ని నందనవనం చేసుకుంటాను. ఇండస్ట్రీ బాగా నడిస్తే, నా జీవితము తృప్తిగా ఏ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోంది. ఇలా నా భావి ఊహ జీవితం కనులముందర లీలగా గోచరిస్తుంది. రైలు, స్టేషనులో ఆగింది చూచాను. వచ్చేది నేను దిగే స్టేషను అనుకుని ఆలోచనలను ఆపాను.

నాన్నగారికి మా స్నేహితుని ఫ్యాక్టరీ గురించి పూర్తిగా చెప్పాను. సగం వాటా 20 వేలు పెట్టుబడి కావాలి ఇమ్మన్నాను. నాన్నగారు నా ఆశలను అడియాసలుగా చేసారు. చెల్లెండ్ల పెళ్ళిళ్లకే డబ్బులేదు. కొంతభూమి అమ్మాలని చూస్తున్నాను. నీకు 20 వేలు ఇవ్వాలంటె మొత్తం భూములను అమ్మాల్సివస్తుంది. ఉన్న భూముల్ని అమ్ముకొని బ్రతకడం ఎలా అన్నారు! భూములపై బ్యాంకులో అప్పు తీసుకోవచ్చని చెప్పాను.

"పుట్టిన గడ్డను వదిలి వెళ్ళడం మంచిదికాదు. నిన్ను మాకు దూరంగా పంపలేము" అన్నారు. నాన్నగారిని ఒప్పించలేక, ఏంచేయలేక నా జీవితము నిరాశా, నిస్పృహలతో యాంత్రికంగా గడుస్తోంది.

చేసేదేమీలేక అప్పుడప్పుడు పొలాలదగ్గరకు వెళుతుండేవాన్ని. పచ్చటి పొలాలవద్ద ఏకాంతంగా కూర్చోడమంటె సరదాగాఉండి ఆ వాతావరణమునమూలంగా వ్యథను మరిపించేది. సాయంత్రంలో నది వైపు పోయి అక్కడ రాళ్ళపై కూర్చుని పారేయేరును, చుట్టవున్న రమణీయ దృశ్యాలను చూసుకుంటూ కాలం గడిపేవాణ్ణి.

ఈ సంవత్సరం నాన్నగారు వద్దంటున్నా వినకుండా ఏవో ఆచారాలు, లాంచనాలు పేరిట చెల్లాయిల పెళ్ళిలకు డబ్బు కావాలని కొన్ని భూముల్ని అమ్మారు. ఇద్దరి చెల్లాయిల పెళ్ళిళ్ళు అయ్యేసరికి సగం భూములు అమ్మాల్సివచ్చింది. తమ్ముణ్ని చదువుకోసం పట్నం పంపించారు. చెల్లాయిలు అత్తవారింటికి పోవడానికి తమ్ముని చదువుకు మరికొంత అప్పు చేయాల్సివచ్చింది.

వ్యవసాయం పట్లు నాకంత శ్రద్ధ ఉండేదికాదు నాన్నగారే చూసుకొనేవారు, పంటలు తెచ్చినధాన్యములు తినడానికిపోగా ఖర్చులకు సరిపోయేవి కావు. కాలం మాంత్రికంగా సాగుతోంది. ఏది ఆగినా కాలం ఆగదు. నాన్నగారు ఆ సంవత్సరం నాకు పెళ్ళిచేస్తే బాధ్యత తీరుతుందన్నారు, నా జీవితానికి ఒక మార్గం కనపడేవరకు నాకు పెళ్ళి వద్దన్నాను, ఏదో పెద్దమాటలు మాట్లాకు ఇంకా ఏమిటి స్థిరపడేది? బుద్ధిగా వ్యవసాయం చేసుకుంటూ ఉండు అన్నారు.

పెళ్ళి అయింది, నా జీవితం మరో మలుపు తిరిగింది. కొంతకాలం కొత్త కాపురం ఆనందంలో సమస్యలు దగ్గరకురాలేదు, కాని సంతోషం నా మదిలో ఎక్కువకాలం నిలువలేదు, అనుకోకుండా ఓరోజు నాన్నగారికి గుండెపోటువచ్చింది, నాన్నగారు చనిపోయి మా కుటుంబమంతా శోకంలో మునిగింది.

నాన్నగారు చనిపోయేటప్పటికి భూముల విలువకు అప్పులున్నాయి, అప్పులవాళ్ళ బాధలుపడలేక భూములన్నీ అమ్మి అప్పులు తీర్చాను.

(తరువాయి 70వ పేజీలో)

కాలుచేయిలేని యిందాక తనకు పిలచిన దాడీవాలా వున్నాడు తను యింతకుముందే రెండుసార్లు యీ యింటి దగ్గరనుంచే వెళ్ళాడు. అప్పటికే పిల్లలు ఏవో చదువు కుంటున్నారు. ఏదో ప్రయివేటు బడి అని తను అటు చూడలేదు సరిగా? ఎవరు యీయన చెప్మా? ఏమండి మీరేనా నన్ను పిలచేరు అంటు వినయంగా అడిగాడు శంకరం.

కుర్చీలో కూర్చున్న దాడీవాలా అంతా కనిపెడు తున్నాడు. దగ్గరకువచ్చినా తనను యింకా గుర్తుపట్ట లేకపోయాడని పూర్తిగా తేలిపోయింది. అయినా ఏం గుర్తువుంటుంది పది సంవత్సరాలకు యిప్పటికి పోనీ తనైనా అప్పటి మనిషి కాదు. అప్పుడు రెండు కాళ్ళు, రెండు చేతులువున్న మనిషిని. యిప్పుడు ఒక కాలు, ఒక చేయి వున్నవాడిని.

ఏంరా! యింకా గుర్తుకురాలేదా? అంటూ హాస్య ధోరణిలో చిరునవ్వుతో పలుకరించాడు ఆ దాడీవాలా. ఆమాట, ధ్వని, చిరునవ్వు పది సంవత్సరాలు శంక రాన్ని వెనుకకుతోసాయి. ఆ చిరునవ్వు తను బాగా చూసిందే. మాట విన్నదే వెంటనే నువ్వు మూ—మూ... కదూ అంటు తడబడే మాటలతో దాడీవాలా వేపు చూచాడు శంకరం.

అవునవును, నేనేరా మూర్తిని. నే సత్యమూర్తిని అమ్మయ్య యిప్పటికైనా గుర్తుకువచ్చింది. చాల్లేరా బాబూ మూర్తి అంటు ఒక్కసారికే కలం చేసుకొని బావురుమన్నాడు. ఆ ఆలింగనంతో మాతృప్రేమలోని ఆనందం పొందినంత ఆనందాన్ని పొందాడు శంకరం. బటబట కన్నీటిబొట్లు పడుతుంటే ఏమిటిరా శంకరం చిన్న పిల్లాడిలా ఆ కన్నీళ్ళునీవును. లేలే అంటు లేవ దీసాడు శంకరాన్ని మూర్తి.

♦ ♦ ♦

మూర్తి వాళ్ళు తన వూరు వచ్చేటప్పటికి తను ఐదవ తరగతి పూర్తిచేసాడు. మూర్తి వాళ్ళ వూళ్ళో హై స్కూలు లేకపోవడంతో అక్కడికి ఐదారు మైళ్ళ దూరంలోవున్న హైస్కూలులో మూర్తిని చదివిస్తూ యుండేవారు. ప్రతిరోజు రానుపోవడంవల్ల ఓసారి ఆరవ తరగతి తప్పింది. మళ్ళీ ఏడవ తరగతిలో తప్పడం

(తరువాయి 79వ పేజీలో)

(26వ పేజీ తరువాయి)

ఉద్యోగంకోసం ప్రయత్నించడం మొదలుపెట్టాను, ఉద్యోగాన్వేషనలో కూడా నాకు దురదృష్టమే ఎదు రైంది, అయినా ఈకాలములో ఉద్యోగం దొరకడ మంటె మాటలా! ధరకాస్తులు పంపెదానికికూడా డబ్బు దొరికేదు కాదు. రోజులు భారంగా గడు స్తున్నాయి, ఉద్యోగ ప్రయత్నం మానుకున్నాను, ఇంటిగడవటం ఎలాగో తోచక చివరికి పట్నంలో ఓ బట్టల షాపులో గుమాస్తాగా చేరాను. కుటుంబాన్ని కూడా అక్కడికి మార్చాను.

ఆ గుమాస్తా ఉద్యోగంలో వచ్చే జీతము మా కుటుం బానికి అందరికీ సరిపోయేదికాదు, కన్నతల్లిని కట్టుకున్న భార్యను పోషించడానికే కష్టమవుతున్నది, తమ్ముడికి ఏమీ పంపడంలేదు, అప్పుడప్పుడు వాడి చదువు ఎలా సాగుతుందో అని బాధపడడం తప్ప వేరే ఏమీ చేయలేకపోతున్నాను. ఈమధ్య అమ్మ ఆరోగ్యము కూడా బాగుండడము లేదు, మందులకు డబ్బులులేవు, రోజులు అతిభారంగా యాంత్రికంగా గడుస్తున్నాయి.

ఒకప్పుడో మాదిరిగా బ్రతికిన మా కుటుంబము ఈరోజు ఈస్థితికి దిగజారడానికి కారణం ఎవరు! నందనవనంలా విల్సి విరియాల్సిన మా జీవితాలు ఇలా ముళ్ళబాటలో పయనింపడానికి నేరం చేసిందెవరు! నేరం ఎవరిది!

★

# గమనిక

ఇదే సంచికలో 36 వ పేజీలో ప్రచురింప బడిన "గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కం ఒక పరిశీలన" రచయిత పేరు శ్రీ వి. కుటుంబ రావు (ప్రవీణ్ సుశ్రీ) వై. ఎం. ఆఫీసు, కాజిపేట.

పొరపాటున, రచయిత పేరు రచనతోపాటు ముద్రణమవలేదు గాన పాఠకులు గమనించ ప్రార్థన.

—సంపాదకుడు.